
సంక్రాంతి
శుభాకాంక్షలతో....
కర్పూరం గోపీధర్-శ్యాంప్రియ సెల్: 9866507189

శ్రీమతే రామానుజాయనమః

దివ్య ప్రబంధము

## 1. పాశురము



★ మార్గళి త్తిజ్గళ్ మది నిరైన్ద నన్నాళాల్
నీరాడ ప్పోదువీర్, పోదుమినో నేరిలైయీర్
శీర్ మల్గుమ్ ఆయ్‌ప్పాడి శెల్వచ్చిరు, మీర్‌కాళ్
కూర్వేల్ కొడున్దొళిలన్ నన్దగోపన్ కుమరున్
ఏరార్న్ద కణ్ణి యశోదై యిళంశింగమ్
కార్మే నిచ్చుజ్గణ్ కదిర్మదియం బోల్ ముగత్తాన్
నారాయణనే నమక్కే పఱైతరువాన్
పారోర్ పుగళప్పడిన్దేలో రెమ్బావాయ్

(పై పాశురము రెండుసార్లు అనుసందించవలెను)

సమృద్ధి సంపదతొ వర్ధిల్లె వ్రేపల్లె
కైంకర్య నగల్దాల్చు కన్యలూ, పడతులూ
మార్గశిర శుభశుక్ల పున్నమగు నేడు
వేలాయుధుడు, క్రూర మృగ శిక్షితుండు
నీల దేహుండును, కలువ నేత్రుండైన
సూర్యచంద్రుల కన్న మిన్న తేజంబున్న
యశోద నందుల సింహకిశోరము, కృష్ణ
నారాయణుడె మన కొర్కెల్దీర్చు స్వామని
నోము స్నానానికై ఇచ్చు గించె వారె
అభిప్రాయము మాది,యోచించి నడవండి.



### గోదాదేవి నోముకై గోపికలను పిలుచుట

చెలియల్లారా! రండి రారండీ!
సంపత్కరములయిన సర్వాభరణములతో
విరాజిల్లుతున్న ఓ గోపకన్నియల్లారా రండి
రారండీ! ఈ రోజు పవిత్రమైన
మార్గశిర్షమాసం. అందులోను పున్నమి వెన్నెల
పిండిఆరబోసినట్లు వున్న వేకువ జాము.
పోటుమగడైన నందుని అనుంగుబిడ్డను
సేవింతమురారే! నీల మేఘశ్యాముడు, పద్మ
నేత్రుడు యశోద ముద్దుపట్టి అయిన
ఆ బాలకిశోరాన్ని సేవించి తృప్తిదీర
సర్వశుభములు పొందుటకు ఈ వేకువన
చన్నీట జల్లులాడి సేవించుటకు పోవుదము
రారే! ఇది మన వ్రతం కదా!

అభినందనలతో..
సెల్: 9866507189
కర్పూరం గోపీధర్
ప్లాట్ నెం.1, ఇ.నం.11-13-69/సి/8, హరిపురికాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

దివ్య ప్రబంధము

## 2. పాశురము

వైయత్తు వాళ్వీర్గాళ్ నాముమ్ నమ్బావైక్కు
చ్చెయ్యుమ్ కిరిశైగళ్ కేళీరో పార్కడలుళ్
పై యత్తు యిన్ర పరమనడిపాడి
నెయ్యుణ్ణోమ్ పాలుణ్ణోమ్ నాట్కాలే నీరాడి
మైయి ట్టెళుదోమ్ మలరిట్టు నాముడియోమ్
శెయ్యాదన శెయ్యోమ్ తీక్కురళై చ్చెన్రోదోమ్
ఐయ్యముమ్ పిచ్చైయుమ్ ఆన్దనైయుమ్ కైకాట్టి
ఉయ్యు మారెణ్ణి యుగన్దేలో రెమ్బావాయ్



లోకాన సిరులను కోరేటి నరులార
నోము నియమాలను శ్రద్ధతో వినుడు
పాల సంద్రమందు పవ్వళించిన స్వామి
పాదాల కైమోడ్చి పాలు, నెయ్యిని తినకు
ప్రాతః స్నానము పిదప పువ్వులు, కాటుక
అలంకారము విడచి ఆచరించుము శిష్ట
అసత్య దోషాల వర్జించి, జ్ఞానులకు
పటువు, సన్యాసులకు పలయు దానంబిచ్చి
నోము భక్తి తోడ చేయ దల్చిన వారె
అభిప్రాయము మాది, యోచించి నడవండి.



### గోదాదేవి నోమునకు నియమాలు తెలుపుట

లౌకిక సుఖాలను లెస్సగా పొందుతున్న
ఓ గోప కన్నియల్లారా! పార లౌకిక సుఖాలకై
చేసే ఈవ్రత నియమాలను తెలియండి.
వేకువజామునే చన్నీట జల్లులాడి క్షీరధిలో
శేషపాన్పుపై పరుండిన పరంధాముని
పాద పద్మములను సేవించాలి.
ఆ వ్రత సమయంలో పాలూ, నేయీ తాగరాదు.
కన్నుల కాటుక పెట్టరాదు. జడలో పూలు
ముడువరాదు.చేయరాని పనులు చేయరాదు.
చేతనైన పనులు పెద్దలకు చేసి పెట్టాలి.
పనికిరాని మాటలతో పరుల నొప్పింపరాదు.
పేదసాదలకు తోచినంత దానమివ్వాలి.
ఇలాగ ఈ వ్రత నియమాలను పాటిస్తూ
పరంధాముని సేవింతము రారే!


అభినందనలతో..
సెల్: 9866507189
కర్పూరం గోపీధర్
ప్లాట్ నెం.1, ఇ.నెం.11-13-69/సి/8, హరిపురికాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

## దివ్య ప్రబంధము

# 3. పాశురము

★ఓంగి యులగళన్ద ఉత్తమన్ పేర్పాడి
నాంగళ్ నమ్బావైక్కు చ్చాత్రి నీరాడినాల్
తీంగన్రి నాడెల్లామ్ తింగళ్ ముమ్మారి పెయ్‌దు
ఓంగు పెరుమ్ శెన్నెల్ ఊడు కయలుగళ
పూంగువళై పోదిల్ పొరివణ్డు కణ్పడుప్ప
తేంగాదే పుక్కిరున్దు శీర్‌త్తములై పత్రి
వాంగక్కుడమ్ నిరైక్కుమ్ వళ్ళల్ పెరుమ్బశుక్కళ్
నీంగాదశెల్వమ్ నిరైన్దేలో రెమ్బావాయ్.

(పై పాశురము రెండుసార్లు అనుసంధించవలెను)





మిన్నంటు వరకెదిగి ముల్లోకములు తన
చరణాల కొలచిన స్వామిని స్తుతియిస్తు
నోము స్నానము చేయ దేశక్షేమమ్మొందు
మాసమున ముదముగా మూడువానలు కురియు
అధిక సస్యాలతో మత్స్యములు త్రుళ్ళిపడి
ఎఱ్ఱ కలువల్లోన భ్రమరాలు నిద్రించు
ఘన పొదుగులతొ ధేను పాలకుండలు నింపుతూ
ఐశ్వర్య సంపదను పూర్తి మన కిచ్చేటి
నోము భక్తితోడ చేయదల్చిన వారె
అభిప్రాయము మాది, యోచించి నడవండి

### నోము నోచడంవల్ల లోకానికి కలిగే మేలు

మూడు అడుగులతో ముల్లోకాలను ఆక్రమించిన పురుషోత్తముని నోరారా కీర్తిస్తూ సంకల్పం చెప్పుకొని, నోముపట్టి చన్నీట స్నానం చేస్తే శుభాలు కలుగుతాయి. పాపాలు తొలుగుతాయి. రోగాలు, దుర్భిక్ష, తస్కరాది భయాలు వుండవు. దేశమంతా నెలకు మూడువానలు కురిసి పచ్చని పైర్లు ఏపుగా పెరిగి సమృద్ధిగా పండుతాయి. ఆ సమయంలో ఎగిసిపడే చేపలతో నీటికయ్యలూ, మత్తుగా తేనెతాగి నిద్రిస్తున్న తుమ్మెదలతో నిండిన ఎర్రనికలువలు నయన మనోహరంగా దర్శనమిస్తాయి. నిండైన పొదుగులు కలిగి ఎంతసేపు పాలుపితికినా కదలని గోగణాలు వృద్ధి పొందుతూ దర్శనమిస్తాయి. ఇట్టి వ్రతాన్ని మనం ఆచరిద్దాం రారే! అని ఆండాళ్ తన చెలియలతో చెప్పి పిలుస్తోంది.

అభినందనలతో..
సెల్: 9866507189
కర్పూరం గోపీధర్
ప్లాట్ నెం.1, ఇ.నం.11-13-69/సి/8, హరిపురంకాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

దివ్య ప్రబంధము

# 4. పాశురము

ఆళిమళైక్కణ్ణా! ఒన్రు నీకై కరవేల్
ఆళియుళ్‌పుక్కు ముగున్దు కొడార్తేతి
ఊళిముదల్వ మరువమ్పోల్ మెయికఱుత్తు
పాళియందోళుడై పర్పనాబన్ కైయిల్
ఆళిపోల్ మిన్ని, వలమ్బురి పోల్ నిన్రదిరిన్దు
తాళాదే శార్ఙ్గముదైత్త శరమళైపోల్
వాళవులగినిల్ పెయ్‌దిడాయ్ నాంగళుమ్
మార్గళి నీరాడ మగిళిన్దేలో రెమ్బావాయ్



వర్షాధిపతి దేవ స్వామి పర్జన్యా
ఔదార్యముతొ జొచ్చిజలధి పానము చేసి
నభమంత వ్యాపించి, జగదీశు మేను వలె
నల్లనై, మిరుమిట్లు మెరయు సుదర్శనంబొలె
పాంచజన్యము పగిది అదిరించి, గర్జించు
కోదండరాముని శరవర్షము కరణి
ధరనున్న వారంత తనివి తీరు వరకు
సుఖస్నాన మొనరించి, మార్గశీర్షము నందు
నోము భక్తితోడ చేయదల్చిన వారె
అభిప్రాయము మాది, యోచించి నడవండి.



## వర్షం కోసం మేఘునికి విన్నపం

ఓ వానదేవుడా! మేము చేయబోవు
ఈ వ్రతానికి నీరు చాల అవసరం, ఆ నీటిని
నీవు సమృద్ధిగా కురిపించ వలసింది. మరి నీళ్లు
నీ కెక్కడివంటావా! సముద్రానికి వెళ్లు. వెళ్లి
సముద్రంలోని నీళ్లను గొంతువరకు తృప్తిగా
తాగి గర్జిస్తూ నింగికెగురు. విష్ణువు యొక్క
నల్లని శరీరంవలె నీవునూ నల్లని ఛాయను
పొందు. జలధిశాయి ధరించిన చక్రకాంతివలె
మెరుపులతోను, శంఖధ్వనివలె
ఉరుములతోను, శార్ఙ్గము నుండి వెలువడిన
తీవ్రమైన శరపరంపరవలె సంతత
వర్షధారలతో లోకాలన్నీ ఆనందించేటట్లు
వర్షించు. గోవిందుని పొందగోరు మేమంతా
ఈ మార్గశిరమాసంలో నీట జల్లులాడి
వ్రతం ఆచరిస్తాం.

అభినందనలతో..
సెల్: 9866507189
కర్పూరం గోపీధర్
ప్లాట్ నెం.1, ఇ.నెం.11-13-69/సి/8, హరిపురంకాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

దివ్య ప్రబంధము

## 5. పాశురము

మాయనై మన్ను, వడమదురై మైన్దనై
త్తూయ పెరునీర్ యమునై త్తుఱైవనై
ఆయర్ కులత్తినిల్ తోన్రుమ్ మణి విళక్కై
త్తాయైక్కుడల్ విళక్కమ్ శెయ్ద దామోదరనై
తూయోమాయ్ వన్దునామ్ తూమలర్ తూవిత్తొళుదు
వాయినాల్ పాడి, మనత్తినాల్ శిన్దక్క
పోయ ప్పిళైయుమ్ ప్పుగుదరువా నిన్రనవుమ్
తీయినల్ తూశాగుం శెప్పేలో రెమ్బావాయ్



ఆశ్చర్య చేష్టితుడు, దైవీయ సంబంధి
మధురా నగర స్వామి,యమునాతటిప్రేమి
గొల్ల కులము యొక్క మంగళ దీపమ్ము
తల్లి యశోదమ్మ కీర్తి పెంచిన కృష్ణ
దాస భూతుల మయ్య తరలొచ్చి శుద్ధితో
పరిమళ పుష్పాల నర్పించి కైమోడ్చి
నోరార స్తుతియిస్తు, ధ్యానిస్తే నిజముగా
వచ్చిన, వచ్చేటి పాపాలు భస్మించు
నోము భక్తితోడ చేయదల్చిన వారె
అభిప్రాయము మాది, యోచించి నడవండి.



### శ్రీ కృష్ణ నామ గానంతో సర్వపాపహరణం

మాయగాడై తిరుగుతూ ఉత్తరమధురను
కాచనట్టి వాడూ, గోపికలతోగూడి
యమునాతీరంలో విహరించేవాడూ,
గోకులంలో జన్మించి తల్లి కడుపును
పండించినవాడూ, అయిన గోపాలకృష్ణుని
మనమందరం మంచి మనస్సుతో
సమీపించి, దాసానుదాసులమై పూలతో
పూజించుదాం. నోరార గానంచేస్తూ
భక్తిభావంతో ధ్యానిస్తే, ఇటు గతంలో
చేసిన పాపాలూ అటు భవిష్యత్తులో రాగల
పాపాలు అన్నీ అగ్నికి తగిలిన దూదివలె
కాలిపోతాయి. కనుక గోవిందుని
కళ్యాణగుణలీలా విశేషాలను,
శ్రీనామాలను గానం చేయటమే ఉత్తమం.
ఇదే కదా మన వ్రతం!

అభినందనలతో..
సెల్: 9866507189
కర్పూరం గోపీధర్
ఫ్లాట్ నెం.1, ఇ.నం.11-13-69/సి/8, హరిపురంకాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

## దివ్య ప్రబంధము

### 6. పాశురము

పుళ్ళుమ్ శిలుంబినకాణ్ పుళ్ళరయ్యన్ కోయిలిల్
వెళ్ళై విళిశంగిన్ పేరరవమ్ కేట్టి లైయో
పిళ్ళా యోళుంది రాయ్; పేయ్ ములై నంజూణ్ణు
కళ్ళచ్చగడం కలక్కళియ క్కాలోచ్చి
వెళ్ళత్తరవిల్ తుయిల మర్న్ద విత్తై
ఉళ్ళత్తు క్కొండు మునివర్గళుమ్ యోగిగళుమ్
మెళ్ళ వెళున్ద అరియ(న పేరరవమ్
ఉళ్ళమ్ పుగున్దు కుళిర్న్దేలో రెమ్బావాయ్



తెల్లవార వచ్చె, పులుగు గుంపులు సాగె
పక్షిరాజరాజ గుడి శంఖధ్వని మ్రోగె
లేలెమ్మ -మమ్ములను లేపింది ఎవరా
మాయ పూతన స్తన గరళమ్ము పీల్చిన
దనుజ శకటు నీడ్చి తన్ని కీళ్ళిర్చిన
క్షీరాబ్ధిలో ముదము శేషశాయి ముందు
ముని, యోగి గణమంత ముకిళించి చేసేటి
హరి నామ భజనె మము స్పందించి లేపినది
నోము భక్తితో నీవు చేయదలచుకున్న
అభిప్రాయము మాది, యోచించి రమ్మిదే.



### గోదాదేవి నోము తెలియని కన్నియను మేల్కొల్పడం

ఓ చెలీ ఇంకనూ నిద్రమత్తులో జోగుతున్నావా! లెమ్ము త్వరత్వరగా లెమ్ము, మేల్కొనుము. ఈ వేకువజామున పక్షిజాలమంతా కూతలు పెడుతూ తమ గూళ్ళను వదలిపెట్టి పోతున్నాయి. ఈ ప్రశాంత సమయంలో గరుడవాహనుడైన శ్రీ స్వామివారిని మేల్కొల్పే ఆలయ శంఖధ్వని నీ చెవులకు వినపడనే లేదా! ఓ చిన్నదానా మేల్కొనుము! చనుబాలు తాగి పూతనను సంహరించినవాడు, తన చిన్ని పాదములచే శకటాసురుణ్ణి భంజించినవాడు అయిన నందబాలుణ్ణి గూర్చి పాడుతున్న పరమగానములు వీనుల విందుగా వినుము. జలధిలో అనంతుడనే శేషునిపై యోగనిద్రలో శయనించిన జగన్నాథుని గూర్చి, ఈ వేకువన నిద్ర మేల్కొన్న మునులు, పరమయోగులు 'హరి హరీ' అని ఆహ్లాదంగా ఆనందంగా వారు చేస్తున్న నామ సంకీర్తనం నీకు వినరాలేదా! ఓ బాలా! ఇకనైనా త్వరగా మేల్కొనుము. మనం వ్రతం ఆచరించవలె గదా!


అభినందనలతో..
సెల్: 9866507189
కర్పూరం గోపీధర్
ప్లాట్ నెం.1, ఇ.నం.11-13-69/ఎ/8, హరిపురికాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

# దివ్య ప్రబంధము

## 7. పాశురము

కీశు కీశెన్రెజ్గమానై చాత్తకలన్దు!
పేశిన పేచ్చరవమ్ కేట్టిలైయో! పేయ్ ప్పెణ్ణే!
కాశుమ్ పిఱప్పుమ్ కలగప్పక్కై పేర్తు
వాశ నఱుజ్గళ లాయిచ్చియర్ మత్తినాల్
ఓశై పడుత్త తయిర రవమ్ కేట్టిలైయో
నాయకప్పెణ్పిళ్ళాయ్! నారాయణన్ మూర్తి
కేశవనై ప్పాడవుమ్ నీకేట్టే కిడత్తియో
తేశ ముడైయాయ్! తిఱ వేలో రెమ్బావాయ్



భరద్వాజ పక్షి కలకూజిత ధ్వనుల్
కొంచెమైనను నీకు చెవిన బడలేదా
పరిమళ కేశాల గొల్లస్త్రీల కంఠ
మంగళాభరణాల గలగల శబ్దాలు
దధి చిల్కు కవ్వాల లయ పూర్వ సవ్వడులు
స్వామినమ్మ పాడు కేశవనామ స్తుతుల్
వినుచుండియు కూడ శయనింతువా పిచ్చీ
తేజస్వి, గోపికా, తలుపు తీయుమమ్మ
నోము భక్తితో నీవు చేయదలచుకున్న
అభిప్రాయము మాది, యోచించి రమ్మిదే



### నోము విషయం తెలిసి నిద్రిస్తున్న నాయకిని మేల్కొల్పడం

ఓ యువతీ! మాకు నాయకివై, నోము నోచు విషయం అంతా తెలిసి ఇంకా నిద్రిస్తున్నావా? ఎంత విడ్డూరం! ఇంకా తెల్లవారనే లేదంటావా! భలేదానివే! అదిగో భరద్వాజ జంటపక్షులు రాత్రి అంతా కలిసి వుండి ఆహారం కొరకు విడిపోతూ కీచుకీచుమని రొదచేయడం నీకు వినపడలేదా? పోనీలే, ఓ చిన్నదానా! గోపికలు వేకువనే లేచి పెరుగు చిలుకుట నీకు కనపడక పోవచ్చు. చిలుకునప్పుడు వారి మెడలో మంగళసూత్రంలోని రెండు తాళిబొట్లు, కాసుల పేరులు రాచుకొని కలిగే చప్పుళ్లు, చేతి గాజుల గలగలలు నీ చెవికి వినపడనే లేదా! మజ్జిగ చిలికేటప్పటి చిర్రుబుర్రుమనే మనోహర శబ్దమైనా వీనుల విందుగా వినగరాలేదా! మాకు నాయకివైన ఓ చిన్నదానా! పరంధాముడైన, సర్వార్థసాధకుడైన శ్రీ కేశవస్వామిని స్తుతిస్తూ పరమగానం చేస్తుండగా నీవు వింటూ కూడా నిదురలో వున్నావా! ఇకనైనా వేగిరమే మేలుకో! మనమంతా వ్రతమాచరించాలిగదా!


అభినందనలతో...
సెల్: 9866507789
కర్పూరం గోపీధర్
ఫ్లాట్ నం.1, ఇ.నం.11-13-69/సి/8, హరిపురంకాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

## దివ్య ప్రబంధము

### 8. పాశురము

కీళ్ వానమ్ వెళ్ళెన్రు ఎరుమై శిరువీడు
మేయ్‌వాన్ పరన్దనకాణ్ మిక్కుళ్ళ పిళ్ళైగళుమ్
పోవాన్ పోగిన్రారై పోగామల్ కాత్తున్నై
కూవువాన్ వన్దు నిన్రోమ్ కోదుకలముడైయ
పావాయ్! ఎళున్దిరాయ్ పాడి ప్పరై కొణ్డు
మావాయ్! పిళన్దానై మల్లరై మాట్టియ
దేవాది దేవనై చ్చెన్రునామ్ శేవిత్తాల్
ఆవావెన్రా రాయ్‌న్దరుళేలో రెమ్బావాయ్





తూర్పు దిక్కు పూర్తి తెల్లవారిన దమ్మ
కొట్టాల పశువులు మేత కెళ్ళిన వమ్మ
స్వామి సేవకెళ్ళె గోపికలను నిలపి
నిన్ను పిలచుట కొరకె వచ్చి నిలచితిమమ్మ
సేవాభిలాషిణి -వేవేగ లేలెమ్ము
చాణూర మల్లుల తగ రక్కసుల ధరన
దునుమాడిన స్వామి దేవదేవుదరికి
చేరి పాడిన ఎడల కృపచేయునమ్మా
నోము భక్తితో నీవు చేయదలచితి వేని
అభిప్రాయము మాది, యోచించి రమ్మిదే.

### స్వామి సేవయందు ఆసక్తికల యువతిని మేల్కొల్పడం

ఓ యువతీ! మేల్కొనవే! తూర్పున ఆకాశం తెల్లబడింది. పచ్చిక బయళ్లలో మంచుచే కప్పబడిన పచ్చికనుమేస్తూ పశువులు స్వేచ్ఛగా తిరుగాడుతున్నాయి. స్వామి వారిని దర్శించే కోరికతో నిన్ను లేపకుండానే వెళ్లేవారిని దారిలోనే ఆపివుంచి నిన్ను పిలుచుటకై మేము వచ్చి వేచివున్నాము శ్రీ కృష్ణుని సేవయందు ఆసక్తిగల ఓ సుందరాంగీ! మేలుకో! మేలుకొని మాతో కలిసి పూజకు రావలసినది. చాణూర ముష్టికులనే పేరుగల మల్లవీరులను మట్టుపెట్టి విలసిల్లు విష్ణుమూర్తిని జేరి పరిపరి విధముల పరమగానములతో కీర్తించినచో ఆ స్వామి "అయ్యో వీరు ఇందరు వచ్చినారే" అని అత్యంత కరుణతో మనలను అనుగ్రహిస్తాడు. కనుక ఓ గోపికా! మేలుకొని వ్రతాచరణకు మమ్ము అనుసరించవమ్మా!

అభినందనలతో..
సెల్: 9866507189
కర్పూరం గోపీధర్
ప్లాట్ నెం.1, ఇ.నం.11-13-69/సి/8, హరిపురి కాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

# దివ్య ప్రబంధము

## 9. పాశురము

తూమణి మాడత్తుచ్చుత్తుమ్ విళక్కెరియ
తూపమ్ కమళ త్తుయిలణై మేల్ కణ్ వళరుమ్
మామాన్ మగళే! మణిక్కదవమ్ తాళ్ తిఱవాయ్
మామీర్! అవళే యెళుప్పీరో ఉన్ మగళ్‌దాన్
ఊమైయో? అన్రిచ్చెవిడో? అనన్దలో
ఏ మప్పెరున్దుయిల్ మన్దిరప్పట్టాళో?
"మామాయన్ మాదవన్ వైకున్దన్" ఎన్రెన్రు
నామమ్ పలవుమ్ నవిన్రేలో రెమ్బావాయ్





రత్న ఖచితమేడ దీప ధూపమ్ముల
పరిమళ ప్రియా –ఓ సుఖశయ్య శయనా
మామ కూతుర, వేగ తలుపు తీసి రమ్మ
ఓ అత్త నీవన్న కూతురును లేపమ్మ
మూగదో –చెవిటిదొ నీ బిడ్డ నే నెరుగ
కావలో, దీర్ఘముగ మంత్రించిన నిద్రో
ఏదైన –వైకుంఠ మాధవనామమ్ములతో
దిగ్గున మేల్కొని మమ్మొచ్చి చేరెదవు
నోము భక్తితో నీవు చేయదలచుకుంటె
అభిప్రాయము మాది, యోచించి రమ్మిదే.

### శ్రీ మంతురాలైన ఒక గోపికను మేల్కొల్పడం

ఓ మామ కూతురా! నిదురలేవమ్మా! మాణిక్య భవనంలో మాణిక్య దీపాల వింత వింత కాంతుల్లో కమ్మని ధూపసువాసనలమధ్య సుతిమెత్తని పడకపై నిద్రిస్తున్నదానా! నిద్ర లేవరాదటే! మణివాకిలి గడియ తియ్యరాదటే! అత్తా! నీ బిడ్డను నీవైనా నిద్ర లేపు. మా మాటలు వినపడినట్లు లేదు., చెవిటిదా? ఏమి మాట్లాడటం లేదు మూగదా? లేక మాటా మంతి లేక నిదురపోవునట్ల మందుగాని మంత్రం గాని వేసినారా?

"గొప్ప గొప్ప మాయలు (లీలలు) చేసేవాడా, మాధవా, వైకుంఠనాథుడా" అని వేయి విధాల నోరారా స్వామివారిని గూర్చి మేమందరం గానం చేస్తున్నా కూడా నీ కూతురు నిదుర లేవలేదు. దయచేసి మా వ్రతాచరణకు మీ ముద్దుల కూతురిని నిద్దుర నుండి లేపండి.

అభినందనలతో.. సెల్: 9866507189
కర్పూరం గోపీధర్
ఫ్లాట్ నెం.1, ఇ.నెం.11-13-69/సి/8, హరిపురంకాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

# దివ్య ప్రబంధము

## 10. పాశురము

నోత్తుచ్చువర్కమ్ పుహిగిన్రవమ్మ నాయ్
మాత్తముమ్ తారారో వాశల్ తిఱవాదార్
నాత్తత్తుళాయ్ ముడి నారాయణన్ నమ్మాల్
పోత్తప్పఱైత్తరుమ్ పుణ్ణియనాల్, పణ్డొరునాళ్,
కూత్తత్తిన్, వాయ్ విళన్ద కుమ్బకరుణనుమ్
తోత్తు మునక్కే పెరున్దయిల్ తాన్ తన్దానో?
అత్తవనన్దలుడై యా యరుంగలమే
తేత్తమాయ్ వన్దు తిరవేలోరెమ్బావాయ్.



నోము చక్కగ నోచి స్వర్గఫలము పొంది
బెట్టుగా తలుపులు తేరవ కుండిన తల్లి
ఒక్క మాటైనను మాట్లాడ వచ్చుకద
మంగళా శాసనుదు, తులసి శిరోధారి
పురుషార్థి, స్థిరబుద్ధి, నారాయుణు చేత
యముని చేత బడ్డ కుంభకర్ణుడేమన్న
ఓడినీకు తన పెద్ద నిద్దురిచ్చేనేమి?
అధిక నిద్ర దాన, నాయకీ తెలివితో
తలుపు తెరచి వచ్చి మము కలువ వమ్మా
అభిప్రాయము మాది, యోచించి రమ్మా.



### శ్రీ కృష్ణునితో ఎక్కువ చనువు గల్గిన గోపికను మేల్కొల్పడం

ఓ చెలీ! మంచి నోము నోచి స్వర్గసుఖాలు అనుభవించుచున్నదానా? తలుపు బిగించి పడుకొంటివేమే? తలుపు తియ్యవే? పోనిలే తలుపు తియ్యకున్నా పర్వాలేదు. ఒక్కమాటైనా నోటితో పలుకరాదా! నీతోడి ఒక్కమాటకైనా మేము నోచుకోలేదా! కుంభకర్ణుడు నీతో ఓడిపోయి తన నిద్రను నీకిచ్చి వెళ్లాడే మోగదా! అందుకే అంత మొద్దునిద్ర నీకు ఆవహించింది. దివ్యపరిమళభరితమగు తులసీమాలలను ధరించివున్న శ్రీమన్నారాయణున్ణి కీర్తించినట్లయితే మనకు కావలసిన కోరికలిస్తాడు. మా గోపికాబృందమునకు అలంకార ప్రాయమైనదానా! ఇకనైనా తెలివి తెచ్చుకొని నిద్దురలేచి తలుపు తెరు! ఈ వేకువన మన మందరం వ్రతమాచరిద్దాం.

అభినందనలతో..
సెల్: 9866507189
కర్పూరం గోపీధర్
ప్లాట్ నెం.1, ఇ.నెం.11-13-69/సి/8, హరిపురికాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

## దివ్య ప్రబంధము

# 11. పాశురము



కత్తుక్కఱ వైక్కణంగళ్ పలకఱన్దు
శత్తార్ తిఱలళియచ్చెన్రు శెరుచ్చెయ్యుమ్
కుత్తమొన్రిల్లాద కోవలర్తమ్ పొర్కొడియే
పుత్తరవల్ గుల్ పునమయిలే పోదరాయ్
శుత్తుత్తుతోళిమా రెల్లారుమ్ వన్దునిన్
ముత్తమ్ పుహున్దు ముగిల్వణ్ణన్ పేర్పాడ
శిత్తాదే పేశాదే శెల్వ ప్పెణ్డాట్టి! నీ
ఎత్తుక్కుఱంగమ్ పొరుళేలో రెమ్బావాయ్

పాలిచ్చె పశువుల క్షీరాన్ని తగ పితికి
యుద్దాన శత్రువుల బలనాశనము చేసి
దోషరహితమైన గోపాల వంశముకు
బంగారు తీగవు -బర్హి ఫింఛానివి
ఘన సర్పము వంటి నితంబం కలదానివి
రా రమ్ము సఖులము నీ వాకిటున్నాము
మేఘ వర్ణుని నామ స్మరణచేయుచున్నాము
కదలక, మెదలక నిద్రించు టేలనే
అభిప్రాయమేమి, ఐశ్వర్య చెప్పమ్మా
మా అభిప్రాయమిది, యోచించిరమ్మా.



### సుగుణాలరాశి, అందాలకుప్ప అయిన ఒక గోపికను మేల్కొల్పడం

ఓ గోపికామణీ! ఒకవైపు దూడలతో గూడియుండు ఆవుల బరువైన పొదుగులనుండి పాలు పితుకుతూ, మరోవైపు శత్రువుల బలాన్ని నశింపజేసే ధైర్యసాహసాలతో విలసిల్లుతూ, దోషరహితులైన యదువీరుల ఇంటిలో పుట్టిన బంగారుతీగవు నీవు! పుట్ట నుండి వెడలు పాము పడగవంటి జఘన భాగము కలిగిన అందాల భరణివేనీవు! వనమయూరమువంటి చాయగలిగిన వన్నెలాడీ! లేచిరమ్ము, చుట్టుపక్కలనున్న మన నేస్తులందరూ నీవాకిటి ముందరికి వచ్చి, నీలమేఘశ్యాముడగు శ్రీకృష్ణుని నోరార గానం చేస్తున్నా, నీవు ఉలుకవు పలుకవు. లక్ష్మీ కరములైన శుభలక్షణాలు కల నీవు ఇంకా నిద్రించడం తగని పని. వెంటనే లేచి వ్రతాచరణమునకు మమ్ము అనుసరించవలసింది.

అభినందనలతో..
సెల్: 9866507189
కర్పూరం గోపీధర్
ప్లాట్ నెం.1, ఇ.నెం.11-13-69/సి/8, హరిపురంకాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

## దివ్య ప్రబంధము



## 12. పాశురము

కనై త్తిళజ్గ తైరుమై కన్టుక్కిరజ్గి
నినైత్తుమురై వళియే నిన్టుపాల్ శోర,
ననైత్తిల్లమ్ శేఱాక్కుమ్ నత్చెల్వన్తజ్గాయ్!
పనిత్తెరై వీళ విన్ వాశల్ కడైపత్తి
శినత్తినార్ తెన్నిలంజ్గైక్కోమానైచ్చెత్త
మనత్తుక్కినియానై ప్పాడవుమ్ నీవాయ్ తిఱవాయ్
ఇనిత్తా నెళున్దిరాయ్ ఈదెన్న పేరుఱక్కమ్
అనైత్తిల్లత్తారు మఱిన్దేలో రెమ్బావాయ్



పాలు చేపుకొచ్చి దూడల స్మరియించి
పితుకువారు లేక గృహమంత కలదిరగి
క్షీరమయము చేయు పశుగణాధిపు చెల్లెలా
మంచుచే తలదడిసి నీ వాకిటున్నాము
కోపముచె లంకేశు చంపిన మన ప్రియ
రామ గానము వినియు నోరు తెరవనేమి
ఇదేమి పెనునిద్ర ఇకనైన లేమ్మా
పడుచులందరు వచ్చి నీ ఇంటి ముందుండి
పిలుచుచున్నారంచు అందరికి తెల్సినది
అభిప్రాయము మాది, యోచించి రమ్మ

### కృష్ణుని నేస్తమైన ఒక సంపన్నుని చెల్లెల్ని మేల్కొల్పడం

ఓ గోపికామణీ! తాళ్లతో కట్టివేసిన దూడల అరుపు విని, వాటిమీది వాత్సల్యంచేత పొదుగులు చేపి, వాటి నుండి పాలు కారిపోవడం వల్ల ఇంటి ముంగిట బురద బురదగా అయిన పశుసంపద వృద్ధిపొందిన గోపకునికి చెల్లెలైనదానా! తలలపైన కురిసే మంచువల్ల తడుస్తూ నీ ఇంటి ముంగిట కాచుకొనివున్నాం. తన సతిని చెరబట్టిన లంకేశుని చంపినట్టి శ్రీరామచంద్రుని గూర్చి పాడుతున్న మమ్ము చేరరావే! చేరి నీవు నోరారా పరమగానం చెయ్యవే! మేము నీకై రామనామం చేస్తున్నా వినీకూడ రాకున్నావటే! ఇది ఏమి విడ్డూరం! ఇకనైనా మేల్కొని మాతో వ్రతాచరణకు రావలసింది.

అభినందనలతో..
సెల్: 9866507189
కర్పూరం గోపీధర్
ప్లాట్ నెం.1, ఇ.నెం.11-13-69/సి/8, హరిపురికాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

## దివ్య ప్రబంధము

### 13. పాశురము

పుళ్ళిన్ వాయ్ కీణ్ణానై పొల్లావరక్కనై
క్కిళ్ళి క్కళైందానై కీర్తిమై పాడిప్పోయ్
ప్పిళ్ళైగళెల్లారుమ్ పావైక్కళమ్ బుక్కార్
వెళ్ళి యెళుస్దు వియాళ ముఱక్కీత్తు
పుళ్ళుమ్ శిలుంబినకాణ్, పోదరిక్కణ్ణినాయ్
కుళ్ళక్కు ళిరక్కుడైన్దు నీరాడాదే
పళ్ళిక్కి డత్తియోపావాయ్! నీ నన్నాళాల్
కళ్ళమ్ తవిర్న్దు కలన్దేలో రెమ్బావాయ్



మాయరూపు దనుజు మట్టుపెట్టిన యట్టి
రామ కృష్ణుల చరిత గానమ్ము చేస్తు
పిన్న పడుచులు తాము సంకేతస్థలి కపుడె
వెళ్ళి యున్నారమ్మ త్వరగ లేవమ్మ
శుక్రుడుదయించెను, గురుడస్తమించె
భ్రమర నేత్రీవిను, పక్షులున్ సాగినవి
నేడు మంచిదినము కపటమ్మును విడచి
కృష్ణు ఎడబాటులో కలిగిన తాపమ్ము
తగ్గుటకు స్నానము మాతొ కలసి చెయ్యి
అభిప్రాయము మాది, యోచించి రమ్మా.



### మరో సుందరాంగిని మేల్కొల్పడం

ఓ గోపికా! బకరాక్షసుణ్ణి చీల్చి చెండాడిన శ్రీ కృష్ణభగవానుని, రావణాసురుని సంహరించిన శ్రీరామచంద్రుని కళ్యాణగుణలీలలను ప్రకటించే పాటలను పాడుకొంటూ మనకంటె చిన్నవయసుగల కన్యకలు అందరు నోము నోచే చోటికి వెళ్ళి చేరారు. తెల తెలవారుతూవుంది. శుక్రుడు ఉదయించి బృహస్పతి అస్తమించాడు. గూళ్లను వదలిన పక్షులు రొదచేస్తూ ఆహారం కొరకు ఎగిరిపోతున్నాయి. పద్మములవంటి, జింకవంటి అందమైన కన్నులు కలదానా! చన్నీట జలకాలాడ తగిన సమయంలో ఇంకా పానుపుపై నిదిరిస్తున్నావా? ఈ శుభదినాన ఇంకా నిద్రేల? మేలుకో కపటం మాని మాతో కలు, జాగు చేయకు. వ్రతమాచరించడానికి మాతోరా!


అభినందనలతో..
సెల్: 9866507189
కర్పూరం గోపీధర్
ప్లాట్ నెం.1, ఇ.నం.11-13-69/సి/8, హరిపురికాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

# దివ్య ప్రబంధము



## 14. పాశురము

ఉజ్గల్ పుళైక్కడై తోట్టత్తు వావియుళ్
శెజ్గళునీర్ వాయ్‌నెగిళి న్దాంబల్ వాయ్ కూంబినకాణ్
శెజ్గల్పొడిక్కూరై వెణ్‌పల్ తవత్తవర్
తజ్గళ్ తిరుక్కోయిల్ శజ్గీడువాన్ పోగిన్దార్
ఎజ్గళై మున్న మెళుప్పువాన్ వాయ్ పేశుమ్
నజ్గా యెళున్దిరాయ్ నాణాదాయ్ నావుడై యాయ్
శజ్గోడు శక్కర మేన్దుమ్ తడక్కైయన్
పజ్గయక్కణ్ణానై ప్పాడేలో రెమ్బావాయ్

మమ్మందరను ముందె లేపెదను నేనంచు
చెప్పి నిద్రిస్తున్న సిగ్గులేని దాన
మీ తోట బావిని చూడు మొక్కసారి
ఎర్ర కలువలు వికసి, నల్లనివి, ముకుళించె
కావి వస్త్రాలతో శైవ సన్యాసులు
పూజలకు గుళ్ళకు వెళ్ళుచున్నారమ్మ
శంఖుచక్రధారి, ఆజాను బాహువు
తామర నేత్ర స్వామి, స్తవము నీవు చేయ
మాట నేర్పరైన, నీదు గాన మిన వచ్చితిమి
అభిప్రాయము మాది, యోచించి రమ్మా.



### వెలుగురేకలు విచ్చుకున్నవి, లేవమ్మా! లే!

కన్యకామణీ! మమ్ము మేల్కొలుపుతానని బీరాలు పలికి నీవే ఆదమరచి నిద్రిస్తున్నావా! ఏమిటీ? ఇంకా తెల్లవారలేదని బుకాయింపు మాటలు సిగ్గులేకుండా పలుకుతున్నావా? అటు చూడు మీ ఇంటి పెరడు కొలనిలోని ఎర్రతామరలు వికసించాయి! నల్ల కలువలు ముడుచుకొన్నాయి! అటు వీధిలో కాషాయాంబరధారులైన సన్యాసులు దేవాలయం తలుపులు తెరచుటకై తాళాల గుత్తులను తీసుకొని పోతున్నారు. మమ్ములను లేపెదనని మాటలు చెప్పినదానవు కొంచమైనా బిడియం లేకుండా ఇంకా నిద్రిస్తున్నావా? శంఖ చక్రాలు ధరించిన, పద్మాలవంటి కన్నులుగలవాడైన శ్రీకృష్ణభగవానుని లీలల గూర్చి నోరార గానం చేయడానికి నిద్రలేచి రావమ్మా! ఇది మన వ్రతం గదా!

అభినందనలతో..
సెల్: 9866507189
కర్పూరం గోపీధర్
ప్లాట్ నెం.1, ఇ.నెం.11-13-69/సి/8, హరిపురంకాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

## దివ్య ప్రబంధము

## 15. పాశురము

ఎల్లే యిలంగిళియే! యిన్నముఱంగుతదియో?
శిల్లెన్రళై యేన్మిన్? నఙ్గైమీర్, పోదురుగిన్రేన్
వల్లై ఉన్ కట్టురైగళ్ పణ్డేయున్ వాయఱిదుమ్
వల్లీర్గళ్, నీఙ్గళే, నానేదా నాయుడుగ
ఒల్లైనీ పోదాయ్, ఉన్నక్కెన్న వేఱుడైయై?
ఎల్లారుమ్ పోన్దారో? పోన్దార్, పోన్దెణ్ణిక్కోళ్
వల్లానై కొన్రానై మాత్తారై మాత్తళిక్క
వల్లానై మాయనై ప్పాడేలో రెమ్పావాయ్.



ఓ లేత చిలుకమ్మ ఇంకను నిద్రేన
చివ్వన -పిలువకుడు వచ్చుచున్నానిదె
మాటకారివి నీవు మాకు తెలియునులే?
ఎవ్వరైన నేమి? వచ్చేమి చేయాలి
గొప్ప అనుభవశాలి -మా గోష్ఠికి రమ్ము
అందరు వచ్చిరా? వచ్చి లెక్కపెట్టు
మనమేమి చేయాలి? అతి మానుష చేష్టి
కంసాది సత్రువుల, బలకరి కువలయాన్ని
దునుమాడిన కృష్ణ గుణగానము కొరకు
అభిప్రాయము మాది, యోచించి మముచేరు.



### ఒక కీరవాణిని మేల్కొల్పుట
(ఇది సంభాషణరూపంలో సాగినది)

చెలికత్తెలు - ఓసీ! చిలుకపలుకులు పలుకుదానా! ఇంకను నిద్రిస్తూ వున్నావా !

కీరవాణి - ష్, వట్లు అదరేట్లు ఏమిటా అరుపు ! ఇదే లేచి వస్తున్నా.

చెలికత్తెలు - చతురవాక్కులు కలదానా ! నీ నోరు మాకు తెలియదా!

కీరవాణి - ఔనౌను మీకు నోరే లేదు! నాకొక్కదానికే వాక్చాతుర్యం వుందిలే!

చెలికత్తెలు - వెంటనే నీవు లేచి బయలు దేరవమ్మా!

కీరవాణి - సరే కానీ, నేను రాలేదని అంటున్నారు కాని, అందరూ వచ్చినారా!

చెలికత్తెలు - అందరూ వచ్చినారు. నీవే వచ్చి లెక్కించుకో! కువలయాపీడమనే మత్తగజాన్ని సంహరించినవాడూ, కంసారి, శత్రుమర్దనుడు, మహామాయగాడు అయిన శ్రీకృష్ణుని లీలల గూర్చి నోరారా కీర్తిద్దాం. ఈ వ్రతానికి మమ్ము అనుసరించు.

అభినందనలతో..
సెల్ : 9866507189
కర్పూరం గోపీధర్
ప్లాట్ నెం.1, ఇ.నం.11-13-69/సి/8, హరిపురికాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

## దివ్య ప్రబంధము



### 16. పాశురము

* నాయగనాయ్ నిన్ర నన్దగోపనుడైయ
కోయిల్ కాప్పానే! కొడిత్తోన్రుమ్ తోరణ
వాశల్ కాప్పానే! మణిక్కదవమ్ తాళ్ తిరవాయ్
ఆయర్ శిరుమియరోముక్కు! అరై పరై
మాయన్ మణివణ్ణన్ నెన్నెలేవాయ్ నేర్న్దాన్
తూయోమాయ్ వన్దోమ్ తుయలెళప్పాడువాన్
వాయాల్ మున్నమున్నమ్ మాత్తాదే అమ్మా! నీ
నేశ నిలైక్కదవమ్ నీక్కేలో రెమ్బావాయ్

(పై పాశురము రెండుసార్లు అనుసంధించవలెను)



నందగృహ రక్షకా, ధ్వజ ద్వార కావలీ
రత్నమయపు తలుపు రయమున తెరువుమా
కపటమ్ము తెలియని మా గొల్ల పడుచులకు
ఆశ్చర్య చేష్టితుడు, నీలవర్ణు, కృష్ణు
శబ్దించె వాద్యాన్ని ఇప్పించెదనని
అనతించిన మేర వచ్చినారమయ్య
మేల్కొలుపు పాడేటి మా గురించి నీవు
మది నేమి తలచినా నోట వద్దనక
నీకు నీవే వచ్చి తలుపు తెరవవయ్య
అభిప్రాయము మాది, యోచించి రావయ్య

### నందుని భవన ద్వారపాలకుని గోదాదేవి ప్రార్థించడం

మా నాయకుడైన నందగోవుని భవనానికి కావలివున్న ద్వారపాలక స్వామీ! మకరతోరణాదులు చెక్కబడి పతాకాలతో అందంగా కనపడుతున్న రతనాల వాకిలి గడియతీసి తలుపులు తెరచిపెట్టు. మేము యదువంశంలో పుట్టిన అమాయకులమైన భామలం! విచిత్రమైన మాయగాడు, నీలమణుల వంటి శరీరచ్ఛాయగలిగిన ఆ నల్లని కన్నయ్య, మాకు ఒక వాద్యాన్ని (పరాన్ని) ఇస్తానని నిన్ననే బాసచేసి ఇక్కడికి రమ్మని చెప్పినాడు. అందువల్ల ఈ వేకువ జామున మేలుకొలుపు మంగళగీతాలను చక్కగా గానం చేస్తూ ఆ కృష్ణమూర్తిని నిద్ర లేపటానికి వచ్చివున్నాం. ఓ ద్వార పాలకా! తొలుదొల్తనే మమ్ము నోటితో వారించకు. దయచేసి తలుపు తెరువు. మేము వ్రతం ఆచరించవలసి వుంది.

అభినందనలతో..
సెల్: 9866507189
కర్పూరం గోపీధర్
ప్లాట్ నెం.1, ఇ.నెం.11-13-69/ఏ/8, హరిపురంకాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

## దివ్య ప్రబంధము

### 17. పాశురము

అమ్బరమే, తణ్ణీరే శోఱే అఱమ్‌శెయ్యుమ్
ఎమ్బెరుమాన్ ! నన్దగోపాలా ! ఎళున్దిరాయ్,
కొమ్బనార్కెల్లామ్ కొళున్దే! కులవిళక్కే
ఎమ్బెరుమాట్టి ! యశోదాయ్ ! అఱివుఱాయ్ !
అమ్బర మూడఱుత్తోఙ్గి యులగళన్ద
ఉమ్బర్ కోమానే ! ఉఱఙ్గాదెళున్దిరాయ్
శెమ్ పొర్కళ లడిచ్చెల్వా ! బలదేవా !
ఉమ్బియుమ్ నీయు మువఙ్గేలో రెమ్బావాయ్.





వస్త్ర, తీర్థ, ప్రసాదాల మెండు దానంజేసె
మా స్వామి గోపాల, కృష్ణ మేల్కొనుమా
స్త్రీలకు ఆదర్శి,కులదీపి, స్వామిని
అమ్మా యశోదమ్మ కరుణమాపై నుంచి
నభమును ఛేదించి, లోకాల్ని కొల్చిన
గోపాలుని నీవె లేపవలెనమ్మా
ఎర్ర బంగారంపు బిరుదు పెండేరము
దండిగ కలిగున్న బలదేవ ధీరా
నీవును, తమ్ముడు లేచి రావాలయ్య
అభిప్రాయము మాది, కరుణతో రాండి.

### శ్రీ కృష్ణ బలరాములను గోదాదేవి మేలుకొలుపు

సంతృప్తిగా నీళ్లు, అన్నవస్త్రాలనిచ్చి, ఆదరంగా
మమ్ము ఆదుకుంటున్న నాయకశిరోమణీ !
ఓ నందగోపస్వామి ! నిద్దుర మేలుకొనవయ్యా !!
మానినీ మణులందరిలోను మిన్నయై వన్నెతెస్తూ
కులదీపమై ప్రకాశిస్తూవున్న
ఓ యశోదమ్మా ! నిద్దుర మేలుకోవమ్మా !!
ఆకాశాన్ని ఛేదించుకొంటూ పెరిగి
లోకాలనన్నింటిని త్రివిక్రముడవై కొలిచిన
దేవాదిదేవా ! శ్రీకృష్ణ ! నిదురచాలించి
మేలుకో స్వామి !
కాళ్లకు ఎర్రని రాళ్లతో మెరుస్తున్న బంగారు
కడియాలు ధరించిన ఓ బలరామా !
నీవూ నీ తమ్ముడు శ్రీ కృష్ణునితోకూడ
నిద్దురమేల్కొని, మమ్ము
ఏలవయ్యా ! మీరంతాలేచి మావ్రతాన్ని
ఫలింపజేయరయ్యా !

అభినందనలతో..
సెల్ : 9866507189
కర్పూరం గోపీధర్
ఫ్లాట్ నెం.1, ఇ.నం.11-13-69/సి/8, హరిపురంకాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

## దివ్య ప్రబంధము

## 18. పాశురము



* ఉన్దు మదకళిత్త! నోడాద తోళ్వలియన్
నన్ద గోపాలన్ మరుమగళే ! నప్పిన్నాయ్ !
కన్దమ్ కమళుమ్ కుళలీ ! కడై తిరవాయ్
వన్దెఙ్గమ్ కోళి అళైత్తనకాణ్ మాదవి
ప్పన్దల్ మేల్ పల్ కాల్ కుయిలి నఙ్గళ్ కూవినగాణ్
పన్దార్ విరలి! ఉన్ మైత్తునన్ పేర్పాడ
చెన్దామరైక్కైయాల్ శీరార్ వళై యొలిప్ప
వన్దు తిరువాయ్ మగిళిందేలో రెమ్బావాయ్

(పై పాశురము రెండుసార్లు అనుసంధించవలెను)

ఓట మెరుగని వాడు, మత్తేభపు జోదగు
నందగోపుల యొక్క కోడలా, నప్పిన్ని
పరిమళ కురులమ్మ తలుపు తీయవమ్మ
తెల్లవారె నంత కోళ్ళు కూయసాగె
గురువింద పందిళ్ళ పికధ్వనుల్ మొదలాయె
బంతి పొందిన వేళ్ళ ఇంతి నీలమ్మా
నీ ప్రియుని నామాలు పాడుటకు రమ్మా
ఎర్రతామరలంటి హస్త కంకణాలు
శబ్దించ, నీవొచ్చి తలుపు తెరవవమ్మ
అభిప్రాయము మాది, కరుణతో రామ్మ



### నీలాసుందరీదేవికి మేలుకొలుపు

మదగజాలను అణచునట్టి మహాబలశాలి, శత్రువులను చూసి వెనుకంజవేయని భుజబలశాలి అయిన నందగోపరాయని ముద్దులకోడలా ! ఓ నీలాసుందరీ దేవీ ! నిద్ర మేలుకోవమ్మా ! కమ్మనైన పువ్వులతో సుగం-ధాలు వెదజల్లే కురులుగల రమణీమణీ ! నిద్దుర లేచి తలుపు తెరువు ! అంతటా కోళ్లు కూస్తున్నవి. గురువింద తీగెల పందిళ్లపైన కోయిలగుంపులు కూతలు పెడుతున్నాయి. పూలబంతులను పట్టుకొన్న అందమైన చేతివేళ్లుగల శుభాంగీ ! నీ నాధుడగు శ్రీ కృష్ణునిగుణాలను కీర్తించేందుకు మేమందరం వచ్చివున్నాము. చూడ ముచ్చటైన నీ చేతిగాజులు గల్లుగల్లుమని శబ్దం చేస్తుండగా కెందామరలవంటి సొంపైన నీ చేతులతో తలుపు తియ్యవమ్మా ! ఓ నీలాదేవీ! తలుపుతీసి మేము నోచుతున్న నోమును ఫలింప జేయవమ్మా !


అభినందనలతో..
సెల్ : 9866507189
కర్పూరం గోపీధర్
ఫ్లాట్ నెం.1, ఇ.నెం.11-13-69/సి/8, హరిపురంకాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

## దివ్య ప్రబంధము



### 19. పాశురము

కుత్తు విళక్కెరియ క్కోట్టుక్కాల్ కట్టిల్ మేల్
మెత్తెన్ర పఞ్చశయనత్తిన్ మేలేరి
కొత్తలర్ పూజ్ఘళల్ నప్పిన్నై కొంగైమేల్
వెత్తుక్కిడన్ద మలర్ మార్పా ! వాయ్ తిరవాయ్
మెత్తడఙ్కణ్ణినాయ్ నా యున్మణాళనై
ఎత్తనైపోదుమ్ తుయిలెళ ఒట్టాయ్‌కాణ్
ఎత్తనై యేలుమ్ పిరివాత్త గిల్లాయాల్
తత్తువ మన్రుత్తగవేలో రెమ్బావాయ్.

గుత్తి దీపంబులు నలుప్రక్కలన్ వెలుగ
గజదంత కోళ్ళున్న మంచమ్ము పైన
సొగసు, శీతల, మృదు, పరిమళ, ధావళ్య
పంచగుణములు శయ్య పొన్పుగా తల్చి
నీళమ్మ వక్షాన శయనించిన ప్రభూ
చింతించ వలదని ఒక్కమాటనరాద
నప్పిన్ని, నీ భర్త నొక్క క్షణమయినా
నిదుర లేవనీవు -ఎడబాటు భయమా
ఇట్టి స్వభావమ్ము తగదమ్మ నీకు
అభిప్రాయము మాది -యోచించి లేపుము.



### శ్రీ కృష్ణుణ్ణి మేల్కొల్పమని దేవేరిని ప్రార్థించడం

నాలుగు మూలల్లో దీపపు సెమ్మలు
వెలుగుతుండగా, దంతపుకోళ్ల మంచమ్మీద,
సుతిమెత్తని దూదిపరుపుపై, జడలో గుత్తులు
గుత్తులుగా వికసించిన పువ్వులను పెట్టుకొన్న,
నీలాదేవికౌగిలిలో నిద్రిస్తున్న శ్రీకృష్ణ దేవా !
నోరు తెరచి ఒక్కమాటైనా మాటాడరాదా!
(శ్రీకృష్ణుడు ఉలుకడు, పలుకడు)
కాటుక పెట్టుకొన్న అందమైన కన్నులుగల
నీలాసుందరీ ! ప్రేమాస్పదుడైన నీపతిని ఎంత
పొద్దుపోయినా నిద్రలేపేందుకు నీకు
మనసొప్పనే లేదా ! నీ స్వామిని క్షణకాలమైనా
నీవు విడిచి పెట్టేదానివిగా కన్పడడం లేదు. ఇది
నీ స్వభావానికి తగని పని. అమ్మా నీలాదేవీ!
స్వామివారితో కూడా మేల్కొని మా నోమును
ఫలింపజేయమమ్మా !

అభినందనలతో..
సెల్ : 9866507189
కర్పూరం గోపీధర్
ఫ్లాట్ నెం.1, ఇ.నం.11-13-69/సి/8, హరిపురంకాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

# దివ్య ప్రబంధము

## 20. పాశురము

ముప్పత్తు మూవర్ అమరర్కు మున్శెన్రు
కప్పమ్ తవిర్కుమ్ కలియే తుయిలెళాయ్
శెప్పముడైయాయ్ తిఱలుడైయాయ్ ! శెత్తార్కు
నేప్ప జ్ఞదుక్కమ్ విమలా తుయిలెళాయ్
శెప్పన్న మెన్ములైచ్చెవ్వాయ్చ్చిరు మరుఙ్గుల్
నప్పిన్నై నఙ్గాయ్ ! తిరువే ! తుయిలెళాయ్
ఉక్కముమ్ తట్టొళియుమ్ తన్దున్ మణాళనై
ఇప్పోదే యెమ్మై నీరాట్టేలో రెమ్బావాయ్.





ముప్పది మూడు కోట్ల దేవుల కండయై
భయము వారిది ముదము పొగెట్టె బలశాలి
ఆశ్రిత రక్షకా - విరోధ ధ్వంసకా
పరిశుద్ధ గోపాల -నిద్ర లేవయ్యా
పగిడి కలశం రీతి మృదువైన చనుద్వయం
ఎర్రని పెదవులు, సింహమధ్యపు సొగసు
అన్నుల మిన్నగా భాసించె నప్పిన్ని
నిద్ర లేచి కరుణతో నోము సామాన్లను
అద్దమును తెచ్చిచ్చి, అందాల కృష్ణుని
మమ్ము కూడ ఇపుడె స్నానింప చేయుమా
అభిప్రాయము మాది, కరుణతో లేపుము.

### గోదాదేవి తమతోపాటు స్వామిని నీరాడజేయమని ప్రార్థించడం

ముప్పైమూడుకోట్ల దేవతలకు భయాలు
కలగడానికి ముందే వారి దగ్గరకు వెళ్లి ,
వారి ఆపదలను తొలగించే
ఓ గోపాలకృష్ణా !
ఇక నిద్దుర మేలుకొనవయ్యా !
(కృష్ణయ్య పలుకనందువల్ల)
స్వర్ణకలశాలవంటి వక్షోజాలు,
పగడాలవంటి ఎర్రని పెదవులు, సొంపైన
సన్నని నడుమూ గలిగి శ్రీమహాలక్ష్మివంటి
సౌందర్యంగల ఓ నీలాదేవి ! నీవైనా నిద్ర
మేల్కోవమ్మా ! మానోమునకు కావలసిన
ఆలవట్టం, అద్దం మున్నగునవి ఇచ్చి
నీ ప్రియుడైన కృష్ణయ్యతో పాటు మమ్మల్నీ
ఇప్పుడే నీరాడజేయవమ్మా !
మేము చేస్తున్న ఈ నోమును
ఫలింపజేయవమ్మా !

అభినందనలతో..
సెల్: 9866507189
కర్పూరం గోపీధర్
ఫ్లాట్ నెం.1, ఇ.నం.11-13-69/సి/8, హరిపురంకాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

## దివ్య ప్రబంధము

# 21. పాశురము

ఏత్తకలఙ్గ ళెదిరిపొంగి మీదళిప్ప
మాత్తాదే పాల్ శొరియుమ్ వళ్ళల్ పెరుమ్ పశుక్కళ్
ఆత్త ప్పడైత్తాన్ మగనే ! అరివురాయ్
ఊత్తముడై యాయ్ ! పెరియాయ్ ! ఉలగినిల్
తోత్తమాయ్ నిన్ర శుడరే ! తుయిలెళాయ్
మాత్తారునక్కు వలితులైన్దు ఉన్ వాశర్కణ్
ఆత్తాదు వన్దు ఉన్నడి పణియు మాప్పోలే
పోత్తియామ్ వన్దోమ్ పుగళ్న్దు ఏలోరెమ్బావాయ్





నిండు, పొర్లు తీరు పాలకుండలు నిండె
గొప్ప పశువులున్న నందుని పుత్రుడా
మేల్కొనవా స్వామి మా కోసమైనా
దృఢ ప్రమాణమ్మయిన వేదమ్ము చేతను
తెలియంగ నేరని తేజరూప, కృష్ణ
మేల్కొనవా స్వామి, మా కోసమైనా
శత్రువులు నీ యొక్క బలమునకు దాసులై
నీ వాకిట కొచ్చి పాదాల బడవలెనని
మంగళా శాసనం చేయవచ్చితిమయ్య
అభిప్రాయం మాది, కరుణించిరమ్మ.

### నీలాదేవి గోదాబృందంతో కలిసి శ్రీకృష్ణుని మేల్కొల్పడం

కుండలు అన్నీ నిండి పొర్లిపోయేవిధంగా పాలను ఇచ్చే ఆవులమందలను దండిగా సంపాదించి ప్రసిద్ధిగన్న నందగోపుని కుమారుడవైన ఓ గోపాలకృష్ణా ! నిదుర మేల్కోవయ్యా ! ఆశ్రితరక్షకా ! ప్రపన్నార్తిహారా ! వేదాతీతుడైన ఉన్నతుడా ! దివ్యతేజో రాశీ ! నిద్దుర మేల్కొనుమా ! శత్రువులు నీ వల్ల పరాజితులై దిక్కుగానక నీ ముంగిటికి వచ్చి నీ పాదాల మీద పడి, మీకు సేవచేస్తున్న రీతిని, మేము పొగడుతూ నీకు మంగళా శాసనం పాడటానికిగాను, నీ దగ్గరివాళ్లం అందరమూ వచ్చివున్నాము. దయచేసి మేలుకో ! నీ కళ్యాణగుణగానం చేస్తున్న మాపై నిండుదయతో మా నోమును సిద్ధింపజేయ వలసింది.

అభినందనలతో...
సెల్ : 9866507189
కర్పూరం గోపీధర్
ప్లాట్ నెం.1, ఇ.నం.11-13-69/సి/8, హరిపురంకాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

## దివ్య ప్రబంధము

### 22. పాశురము

అఙ్గణ్ మాఞాలత్తరశర్ అభిమాన
బఙ్గమాయ్ వన్దు నిన్ పళ్ళికట్టిల్‌కీళే
శఙ్గమిరుపార్ పోల్ వన్దుతలై ప్పెయ్‌దోమ్
కిఙ్గిణివాయ్ చ్చెయద తామరైప్పూప్పోలే
శెఙ్గణ్ శిరిచ్చిరిదే యెమ్మేల్ విళియావో
తిఙ్గళు మాదిత్తియను మెళున్దార్పోల్
అఙ్గణ్ణిరణ్డు ఙ్గొణ్డు ఎఙ్గళ్‌మేల్ నోక్కుదియేల్
ఎఙ్గళ్‌మేల్ చాబ మిళన్దేల్ రెమ్బావాయ్.



లోకాన్ని ఏలిన రాజు లెంతోమంది
గర్వమంతయు విడచి గుంపులుగా వచ్చి నీ
ముందు నిలబడినట్లు మేమును వచ్చితిమి.
ప్రేమ నేత్రాలతో మము కట్టాక్షింపవా
ఘల్లు గజ్జెల రీతి హృద్యమ్మని పించు
వికసిత కలువోలె ఎర్రతనముతోచు
రవిచంద్రులుదయించు నట్లున్న రీతిలో
సొగసైన కన్నులతో మావంక నువు చూస్తే
మా పాపములు స్వామి, పటాపంచలగును
అభిప్రాయము మాది, కరుణించి దయచూడు.



### శ్రీ గోదా, నీలాదేవులు శ్రీకృష్ణుని దయను కోరడం

భూమండలంలోని చక్రవర్తులంతా తమ శరీర అభిమానాలను, అహంకారాలను పూర్తిగా వదిలివేసి, నీ మంచము దగ్గరికి వచ్చి, దేవరవారి దయకై కాచుకొని వున్నవారివలె, మేమూ గుంపుగా వచ్చి నీ దివ్యసన్నిధిలో నిలిచివున్నాము. కృష్ణా ! మువ్వల నోరులాగ, అరవిరిసిన ఎర్రని తామర మొగ్గవలెనున్న నీ కన్నుల్ని మెల్లమెల్లగ తెరచి నీ చల్లనిచూపు మాపై ప్రసరింపజేయుమా ! ఓ కన్నయ్యా ! సూర్యచంద్రులు ఉదయించినట్లుగా మనోహరమైన నీ రెండు కన్నులతో మమ్మల్ని దయతో కటాక్షించినచో మా పాపాలన్నీ భస్మమైపోతాయి. అప్పుడే కదా మా వ్రతం సఫలమవుతుంది.

అభినందనలతో..
సెల్ : 9866507189
కర్పూరం గోపీధర్
ఫ్లాట్ నెం.1, ఇ.నం.11-13-69/సి/8, హరిపురంకాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

# దివ్య ప్రబంధము

## 23. పాశురము

*మారిమలై ముళఞ్జిల్ మన్నిక్కిడన్దుఅఙ్గమ్
శీరియ శిఙ్గరివిత్తుత్తీవిళిత్తు
వేరిమయిర్ పొఙ్గ వెప్పాడుమ్ పేర్న్దుదరి
మూరి నిమిర్న్దు ముళఙ్గిప్పురప్పట్టు
పోదరుమాపోలే, నీ పూవైప్పూవణ్ణా ! ఉన్
కోయిల్ నిన్రిఙ్గనే పోన్దరుళి కోప్పుడైయ
శీరియ శిఙ్గాసనత్తిరున్దు యామ్ వన్ద
కారియమారాయ్ న్దరుళేలో రెమ్బావాయ్

(పై పాశురము రెండుసార్లు అనుసందించవలెను)





కొండ గుహల్లోన వానకాలమందు
దిట్టంగ శయనించె మృగరాజ సింహంబు
మేల్కాంచి ఉగ్రంగ గర్జించి ఒళ్ళిరిచి
రోమాలు నిగిడించి నలువైపులా చూచి
ఠీవి సాగు విదము యదుసింహమా నీవు
నీల దేహ, కృష్ణ గృహము వెడలిరమ్ము
వచ్చి జయశీలపు సింహసనము కొమ్ము
మా యొక్క కార్యాల ముదము విచారించి
కృప చేయవలెనని కోరుచుంటిమి స్వామి
అభిప్రాయము మాది, కరుణతో రమ్ము

### యదుకిశోరానికి గోదాదేవి విన్నపాలు

వానాకాలంలో గుహలో నిద్రిస్తున్న సింహం
ఒక్కసారిగా నిద్రలేచి, వళ్ళు సాగదీసి
విరుచుకొని, గగుర్పాటుగా వళ్లు దులపుకొని
శౌర్యంగా చూస్తూ, గంభీరంగా గర్జిస్తూ
వచ్చినట్లుగానే,అవిసె పుష్పం వలె నల్లని మేనితో
నిగనిగ -మెరుస్తున్న ఓ కన్నయ్యా !
శయనమందిరం నుండి బయలు వెడలి
కొలువుమంటపానికి విజయం చేసి
సింహాసనంపై ఆసీనుడవై మా విన్నపాలు విని,
అనుగ్రహించు మయ్యా ! అప్పుడే నీ దయతో
మా వ్రతం తప్పక ఫలిస్తుంది.

అభినందనలతో...
కర్పూరం గోపీధర్

## దివ్య ప్రబంధము



## 24. పాశురము

*అన్రివ్వులగ మళన్దాయ్ ! అడిపోత్తి
చ్చెన్రఙ్గుత్తెన్నిలఙ్గైశెత్తాయ్ ! తిఱల్ పోత్తి
పొన్రచ్చగడ ముదైత్తాయ్ ! పుగళ్‌పోత్తి
కన్రు కుణిలా వెఱిన్దాయ్ ! కళలో పోత్తి
కున్రుకుడైయా వెడుత్తాయ్ ! కుణమ్ పోత్తి
వెన్రు పగైక్కెడుక్కుమ్ నిన్‌కైయిల్ వేల్ పోత్తి
ఏన్నెన్నున్ శేవగమే యేత్తిప్పఱై కొళ్వాన్
ఇన్రు యామ్ వన్దోమ్ ఇరఙ్గేలో రెమ్బావాయ్

(పై పాశురము రెండుసార్లు అనుసందించవలెను)



రెండడుగులచె నాడు భువి కొలచిన స్వామి
శ్రీ పాదముల కిదె శుభమంగళం !
సీత నెడబాపిన రావణు పురికేగి
దునుమాడిన శక్తి కిదే శుభమంగళం !
మాయరూప శకటు దనుజ సంహారగు
కృష్ణ కీర్తికి మాదు శుభమంగళం !
దూడగా వచ్చిన దుష్ట రాక్షస నిహత
హరి పాదముల కిదే శుభమంగళం !
గోవర్ధన మెత్తి గోపాల రక్షకుడైన
గుణవిశేష కృష్ణుకు శుభమంగళం !
శత్రు లెల్లరినీ తెగ నాశమ్ము చేసేటి
మీ చేతి బల్లెముకు శుభమంగళం !
మీ చరిత స్తుతి చేసి తరియింపవచ్చితిమి
అభిప్రాయము మాది, యోచించి రమ్ము.

### గోవిందునికి గోదాదేవి పాడిన మంగళాశాసనం

"పూర్వం లోకాలన్నిటినీ నీ అడుగులతో కొలచిన స్వామి ! నీ పాదాలకు మంగళం ! లంకలోని రక్కసుల్ని అందర్నీ మట్టుపెట్టినవాడా ! నీ బహుబలానికి శుభమంగళం ! శకటాసురుణ్ణి చిన్నపాదాలతో తన్నిన స్వామి ! నీ కీర్తికి మంగళం ! వత్సాసురుణ్ణి ఒడి సెలరాయివలె విసిరివేసి, కపిత్థాసురుని కూల్చివేసిన బలశాలీ ! నీ అడుగులకు మంగళం ! శుభమంగళం !! గోవర్ధన గిరిని గొడుగుగా ఎత్తికాపాడిన స్వామి నీ కృపకు దివ్యమంగళం ! శత్రువులను కూల్చే నీ చేతి దివ్యాయుధానికి జయమంగళం ! నిత్యయ శుభమంగళం !!" --అని ఈ విధంగా ఈరోజు స్వామివారి శౌర్యాన్ని గానం చేయటమే మా వ్రతం. కనుక స్వామి 'పఱై' అను వాయిద్యాన్ని (పురుషార్థాలను) అనుగ్రహించి మా వ్రతాన్ని పూర్తిగా సిద్ధింపజేయవలసింది.

అభినందనలతో...
సెల్: 9866507189
కర్పూరం గోపీధర్
ప్లాట్ నెం.1, ఇ.నం.11-13-69/సి/8, హరిపురంకాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

# దివ్య ప్రబంధము



## 25. పాశురము

ఒరుత్తి మగనాయ్ పిఅన్దు ఓరిరవల్
ఒరుత్తి మగనాయ్ ఒళిత్తు వళర,
తరక్కిలా నాగిత్తాన్ తీఙ్గునినైన్ద
కరుత్తైప్పిళైప్పిత్తుకఞ్జన్ వయిత్తిల్
నెరుప్పెన్న నిన్ర నెడుమాలే ! యున్నై
అరుత్తిత్తు వన్దోమ్, పఱై తరుతియాగిల్
తిరుత్తక్క శెల్వముమ్ శేవగముమ్ యామ్పాడి
వరుత్తముమ్ తీర్న్దు మగిళిన్దు ఏలో రెమ్బావాయ్

దేవకీ పుత్రుడుగ పుట్టినట్టి కృష్ణ
యశోద బిడ్డగా పెరుగుట గిట్టక
కంసుడు నిను జంప చెడుతలంపులన్ని
వ్యర్ధమ్ము చేసి, వాని కడుపు మంటైన,
ఆశ్ర జన రక్షకా, పురుషార్ద, వచ్చితిమి
మా ఉద్దేశ్యము నీకు అవగతంబైతే
మహాలక్ష్మి సంపదను, రక్షించె వీర్యం
దయతో ప్రసాదించు, దానమ్ము చేస్తు
నీ ఎడబాటు శ్రమతొలగి, సంతసించెదమయ్య
అభిప్రాయము మాది, కరుణఆలోచించు.



### గోదాదేవి పురుషార్థాలను కోరడం

ఓ కృష్ణా ! దేవకీదేవికి పుత్రునిగా జన్మించావు. ఆరాత్రే యశోదకు పెంపుడు బిడ్డవై రహస్యంగా పెరుగుతుండగా, నిన్ను చంపడానికి చేసిన దురాలోచనను వమ్ముచేసి కంసునికి కడుపుమంటను రగిల్చిన స్వామి ! నిన్ను ఆశ్రయించిన మాపై మిక్కిలి ప్రేమగలవాడా ! మా ప్రార్థనల్ని ఆలకించు. మేము పురుషార్థాలను కోరడానికి ఇక్కడికి వచ్చాము. వాటిని మాకు అనుగ్రహించితే నీ శౌర్యాన్ని, మా క్లేశాలన్నీ తొలగేట్లుగా కీర్తించి సంతోషిస్తాము. ఇదే మా వ్రతం యొక్క పరమార్థం స్వామి !

అభినందనలతో...
సెల్: 9866507189
కర్పూరం గోపీధర్
ప్లాట్ నెం.1, ఇ.నం.11-13-69/సి/8, హరిపురంకాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

## దివ్య ప్రబంధము

### 26. పాశురము

మాలే ! మణివణ్ణా ! మార్గళి నీరాడువాన్
మేలైయార్ శెయ్‌వనగళ్ వేణ్డువన కేట్టియేల్
ఞాలత్తై యెల్లామ్ నడుఙ్గ మురల్వన
పాలన్న వణ్ణత్తు ఉన్ పాఞ్జ శన్నియమే
పోల్వన శఙ్గఙ్గళ్, పోయ్‌ప్పాడుడై యనవే
శాల ప్పెరుమ్ పఱైయే, పల్లాణ్డిశైప్పారే
కోలవిళక్కే, కొడియే, వితానమే
ఆలినిలైయాయ్ ! అరుళేలో రెమ్బావాయ్





ఆశ్రితప్రేమి, ఓ నీల వర్ణ దేహ
మార్గశిర స్నానంకై బుధులు చేయునట్టి
కార్యములు విందురా -మాకు సమకూర్తురా
పాంచజన్యం వలె శబ్దించు శంఖాలు
మిక్కిలి గొప్పవగు వాద్య విశేషాలు
పెరియాళ్వార్లకు దీటు మంగళా శాసకులు
మంగళ దీపము, ధ్వజము, మేలుకట్ట
అనేకములు ఇచ్చి వటపత్రశాయి
కృప చేయుమయ్య ఓ కృష్ణ గోపాలా
అభిప్రాయము మాది, కరుణప్రసాదించు.

### నోము సామగ్రికై గోదాదేవి ప్రార్థించడం

స్వామి ! ఆశ్రయించినవాళ్లను అత్యంత ప్రీతితో రక్షించేవాడా ! ఇంద్ర నీలమణివంటి నల్లనిమేనితో నిగనిగ మెరుస్తున్న శ్యామసుందరా ! ఈ మార్గశిరమాసంలో వ్రతం ఆచరించడానికి పెద్దలు నిర్దేశించిన కొన్ని వస్తువులు మాకు కావాలి. పాలవలె తెల్లగా మెరుస్తూ ధ్వనిచేత లోకాలన్నింటిని కంపింపజేసే నీ పాంచజన్య శంఖంలాంటి శంఖాలూ, ఇంకా మంగళాశాసన సమయాన మోగించే పెద్ద పెద్ద వాద్యాలూ, మంగళాశాసకులైన ఆచార్య స్వాములూ, మంగళదీపాలూ, మంగళ పతాకాలూ... ఇవన్నీ మాకు నిండు దయతో ఇస్తూ మా వ్రతాన్ని సిద్ధింపజేయు మో దేవా!

అభినందనలతో..
సెల్ : 9866507189
కర్పూరం గోపీధర్
ప్లాట్ నెం.1, ఇ.నం.11-13-69/సి/8, హరిపురంకాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

# దివ్య ప్రబంధము

## 27. పాశురము

కూడారై వెల్లుమ్ శీర్ గోవిన్దా ! ఉన్దన్నై
ప్పాడిప్పఱైకొణ్డుయామ్ పెఱుశెమ్మానమ్
నాడుపుగళుమ్గై పరిశినాల్ నన్రాగ
శూడగమే తోళ్ వళైయే, తోడే శెవిప్పూవే,
పాడగమే, యెన్రనైయ పల్ కలనుమ్ యామణివోమ్,
ఆడై యుడుప్పోమ్, అదన్‌పిన్నే పాల్‌శోఱు
మూడ నెయ్ పెయ్దు ముళఙ్గైవళివార
కూడి యిరున్దు కుళిర్ న్దేలోరెమ్బావాయ్

(పై పాశురము రెండుసార్లు అనుసంధించవలెను)



శత్రువుల జయించె కళ్యాణగోవింద
మిమ్ము స్తోత్రము చేసి పొందు ప్రాప్యమ్ములు
లోకులచె లెస్సగా పొగడబడుతుండాలి
కడియాలు, కమ్మలు, కర్ణభూషితాలు
కంఠాభరణాలెన్నొ ధరింతుము దేవ
మంచి వస్త్రమ్ములు మేలుగా ధరియించి
పాల సాదము మునుగు నెయ్యించు కొనుచు
మోచేతి వరకది కారు చుండంగ
మీతో మేమందరం కలసి సుఖించాలే
అభిప్రాయము మాది, కరుణనేరవేర్చు



### నోముఫలంగా సంపదల్ని కోరడం

గోవిందా! నీవు శత్రువులందర్నీ గెలిచే శౌర్యగుణసంపద గలవాడవు. నోముకు కావలసిన పరికరాలని పొందడం మాత్రమే మాకు తృప్తి కాదు. నోము నోచినతర్వాత లోకులంతా మెచ్చుకొనేటట్లుగా వజ్రవైడూర్యాలు పొదిగిన చేతిగాజులు, చెవికమ్మలు కర్ణపుష్పాలు, భుజకీర్తులు, కాళ్ళకు కడియాలు మొదలైన అనేక నగలు, సొమ్ములు మేము అలంకరించుకోవాలి. అంతమాత్రమే కాదు. మంచి మంచి పట్టువస్త్రాలు ధరించాలి. ఆ తర్వాత స్వామి ! మీతో కలిసి కమ్మని పాలన్నంలో దండిగా నేతిని వేసుకొని, ఆ పాయసాన్ని జుర్రుకుంటూ ఆనందంగా గడపాలి. మమ్మల్ని అలా అనుగ్రహించుమయ్యా స్వామి! అప్పుడే కదా మా వ్రతం ఫలించినట్లు అవుతుంది !

అభినందనలతో..
సెల్: 9866507189
కర్పూరం గోపీధర్
ఫ్లాట్ నెం.1, ఇ.నం.11-13-69/సి/8, హరిపురంకాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

## దివ్య ప్రబంధము

## 28. పాశురము

**కఱవైగళ్ పిన్‌శెన్రు కానమ్ శేర్‌న్దుణ్బోమ్*
అఱివొన్రు మిల్లాద ఆయ్‌క్కులత్తు* ఉన్దన్నై
ప్పిఱవి పెఱున్దనై పుణ్ణియమ్ యాముడైయోమ్*
కుఱైవొన్రు మిల్లాద గోవిన్దా ! ఉన్దన్నోడు
ఉఱవేల్ నమక్కు ఇఙ్గు ఒళిక్క ఒళియాదు*
అఱియాద పిళ్ళైగళోమ్, అన్బినాల్* ఉన్దన్నై
చ్చిఱు పేరళైత్తనవుమ్ శీఱి యరుళాదే*
ఇఱైవా! నీ తారాయ్ పఱైయేలో రెమ్బావాయ్

(పై పాశురము రెండుసార్లు అనుసంధించవలెను)





గోవులెంట మేం కాన బ్రతికెటోళ్ళం
తెలివి లేని మా గొల్లకులము నందు
మీ జన్మ పుణ్యంచే ధన్యమైనోళ్ళం
నీతో సంబంధమ్ము, గోవింద, ఏ విధము
తొలగ తోచుకున్న తొలగేది కాదు
జ్ఞాన మింత లేని ఆడబిడ్డలమయ్య
చిన్న పేరుతో మిమ్ము ప్రేమగా పిలిచినా
కోపగించకయ్య, కృష్ణ మా స్వామి
కోరినవి మాకిచ్చి కృప చేయు ప్రేమీ
అభిప్రాయము మాది, కరుణప్రసాదించు

### గోపికలు తమ భక్తిప్రపత్తులు వెల్లడించడం

స్వామీ ! మేము పశువులవెంట పోతూ, వాటిని, అడవుల్లో మేపుకొంటూ జీవించే వాళ్లం. నీవు జన్మించినందువల్ల గోకులం మహాపుణ్య ప్రదమయ్యింది. అలాంటి గోపల్లెలోనే మా భాగ్యవశంచేత మేమూ పుట్టాం ! సర్వలక్షణశోభితుడైన గోవిందా ! ఈ గోపల్లెలో నీ తోడి మా సంబంధం విడదీయలేనిది, విడదీయరానిది. మేము ఏమీ తెలియని అమాయకులమైన గోపకన్నెలం ! స్వామీ ! నేస్తాలమైన మేము ప్రేమతో అతిచనువుగా నిన్ను ముద్దు పేర్లతో పిలిచినందుకు అలిగిపోవద్దు. మాపై దయ కలిగి పురుషార్థాలను ప్రసాదించి మా నోమును నెరవేర్చు.

అభినందనలతో...
సెల్ : 9866507189
కర్పూరం గోపీధర్
ఫ్లాట్ నెం.1, ఇ.నెం.11-13-69/సి/8, హరిపురంకాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

# దివ్య ప్రబంధము

## 29. పాశురము

*శిత్తుం శిఱుకాలే వన్దుఉన్నై చ్చేవిత్తు* ఉన్
పొత్తామరై యడియే పోత్తుమ్ పోరుళ్ కేళాయ్*
పెత్తంమ్మేయ్‌త్తుణ్ణుం కులత్తిల్ పిఱన్దు* నీ
కుత్తేవల్ ఎజ్గళై కొళ్ళామల్ పోగాదు*
ఇత్తై పఱై కొళ్వా నన్రుగాణ్ గోవిన్దా !
ఎత్తైక్కుఏళేళు పిఱవిక్కుం* ఉన్దన్నోడు
ఉత్తోమే యావోం ఉనక్కే నాం అట్చెయ్‌వోమ్*
ముత్తైనజ్కామజ్గళ్ మాత్తైలో రెమ్బావాయ్.

(పై పాశురము రెండుసార్లు అనుసంధించవలెను)





మిక్కిలుదయంబె మీ బంగారు పాదాల
పూజించి మేజెప్పు కోరికను వినుము
పశుపాలకునిగ పుట్టి, పెరిగిన నీవు మా
అంత రంగిక సేవ లొద్దన కూడదు
దాసులైన మేము, ఇచ్చింది తీసుకొని
వెళ్ళి పోయేవార మస్సలే కాదయ్య
ఏడేడు జన్మలకు మీ వారమేనయ్య
దాస్యము చేసేటి శేషభూతుల మయ్య
మా కోర్కెలు తీర్చి మము కావుమయ్య
అభిప్రాయము మాది, కరుణప్రసాదించు

### నిత్యమూ స్వామి వారి సేవ కోరడం

పొద్దు పొడవడానికి ముందే మసక మసక చీకటిలో వచ్చి సేవించి నీ పవిత్రపాదపద్మాలకు మంగళాశాసనం పాడుతున్న మా ప్రార్థనను విను మయ్యా స్వామీ ! పశువులను మేపుకుంటూ జీవనం సాగించే గోపల్లె వాడలో సామాన్యుల ఇంట జన్మించి అందరికి అందుబాటులో ఉండే స్వామి ! దాసానుదాసులమై నిన్ను సేవిస్తున్న మా అంతరంగ భావాలను తృణీకరించవద్దు. ఈరోజు నీ నుంచి ఒక్క పరమార్థాన్ని పొందేందుకు మాత్రమే రాలేదు సుమా ! ఓ గోవిందా ! ఎల్లవేళలా, ఏడేడు జన్మలా స్వామివారితో సంబంధాన్ని కలిగి సేవ చెయ్యగోరుతున్నాము. ఇంక ఇతర కోరికలకు అవకాశమివ్వవద్దు. మాకు తప్పక వ్రతఫలం అందజెయ్యి.

అభినందనలతో...
సెల్ : 9866507189
కర్పూరం గోపీధర్
ఫ్లాట్ నెం.1, ఇ.నం.11-13-69/సి/8, హరిపురంకాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35

## దివ్య ప్రబంధము



# 30. పాశురము

*వఙ్గ క్కడల్ కడైన్ద మాదవనై కేశవనై*
త్తిఙ్గళ్ తిరుముగత్తు చ్చేయిళై యార్ శెన్నిరైఞ్జి*
అఙ్గప్పఱై కొణ్డవాత్తై* అణిపుదువై
ప్పైఙ్గమల త్తణ్డెరియల్ బట్టర్ పిరాన్ కోదై శొన్న*
శఙ్గత్తమిళ్ మాలై ముప్పదుమ్ తప్పామే*
ఇఙ్గు ఇప్పరిశురై ప్పార్ ఈరిరణ్డు మాల్వరైత్తోళ్ *
శెఙ్గణ్ తిరుముగత్తు చ్చెల్వత్తిరుమాలాల్*
ఎఙ్గుమ్ తిరువరుళ్ పెత్తు ఇన్బుఱువ రెమ్బావాయ్ !

(పై పాశురము రెండుసార్లు అనుసంధించవలెను)

"శ్రీ ఆణ్డాళ్ తిరువడిగళ్ శరణమ్ -శరణమ్ ప్రపద్యే"



సముద్ర మధనుడౌ, మాధవుని, కేశవుని
చంద్రముఖులు మరి ఆభరణశోభితలు
వ్రేపల్లె గోపికలు స్తోత్రమ్ము చేసి
నోము సామాన్లను పొందిన విధమ్మును
శ్రీ విల్లిపుత్తూరు పెరియాళ్వార్ల కూతురు
ఆండాళ్ళు ద్రవిడంలో ఆనతిచ్చినటువంటి
ముప్పది పాశురాల నొక్కటి వదలక
శ్రద్ధతో పఠించు వారికా శ్రీః పతి
విభూతులెన్నిటినో కృప చేయునని తెలియు
అభిప్రాయము మాది, యోచించి చదవండి.
ఆండాళ్ దివ్య తిరువళీ గళె శరణం !

"శ్రీ ఆణ్డాళ్ తిరువడిగళ్ శరణమ్ -శరణమ్ ప్రపద్యే"

### వ్రతాచారణమే ఇహపర సౌఖ్యాలకు మూలం!

ఓడలు తిరుగాడే మహాసముద్రాన్ని చిలికిన శ్రీ మహావిష్ణువూ, కేశియను రాక్షసుని సంహరించినవాడూ అయిన శ్రీ గోపాలకృష్ణుని సన్నిధిని జేరి గోదాదేవి భక్తితో స్తుతించి కీర్తించింది. నానా రకాలైన ఆభరణాలను అలంకరించుకొన్న చంద్రముఖులైన గోపికలు వ్రేపల్లెలో పొందిన వరాల వృత్తాంతాన్ని వివరిస్తూ శ్రీ గోదాదేవి 'తిరుప్పావు' స్తుతిని చేసింది. గోదాదేవి భూమండలానికే అలంకారప్రాయమైన శ్రీ విల్లిపుత్తూరు క్షేత్రంలోని విష్ణుచిత్తుడనే పరమభాగవతోత్తముని ముద్దుల కూతురు. మనోహరమైన వికసితతామరపుష్పమాలను ధరించిన శ్రీ గోదాదేవి (ఆండాళ్) తమిళభాషలో సమర్పించిన "తిరుప్పావై" అనే ముప్పది పాశురములుగల పుష్పమాలికను ధనుర్మాసంలోగాని, లేదా ప్రతినిత్యమూగాని పారాయణచేసేవారు. చతుర్భుజుడై పద్మనేత్రుడై సుందరదరహాసవదనారవిందుడై సర్వసంపదలతో విరాజిల్లుతున్న శ్రీనివాసప్రభువుల పరిపూర్ణ కృపాకటాక్షములకు పాత్రులై, ఇహపర సౌఖ్యాలు పొందుతారు. మహిమాన్వితమైన ఈ వ్రతాన్ని ఎల్లరూ ఆచరించి ఆనందించవచ్చు.

"జై శ్రీమన్నారాయణ"

"శ్రీ ఆణ్డాళ్ తిరువడిగళ్ శరణమ్ -శరణమ్ ప్రపద్యే"

అభినందనలతో..
సెల్ : 9866507189
కర్పూరం గోపీధర్
ఫ్లాట్ నెం.1, ఇ.నెం.11-13-69/సి/8, హరిపురంకాలనీ, సరూర్‌నగర్, హైదరాబాదు-35



**In association with Pravachanam.com**